క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భువనగిరి: భువనగిరి పట్టణంలో సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ పట్టణ ఏఈ సాయికృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బొమ్మాయిపల్లి అండర్ పాస్ నుంచి హైదరాబాద్ చౌరస్తా వరకు ఎల్‌టీ లైన్స్ టవర్స్ మీదికి లైన్ షిఫ్టింగ్ చేయనున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పట్టణంలోని ప్రధాన రహదారికి ఇరుపక్కల సాయి కన్వెన్షన్, హౌసింగ్‌బోర్డుకాలనీ, వైఎస్సార్ గార్డెన్ వెనుకవైపు, ప్రధాన రహదారికి ఇరువైపులా హైదరాబాద్ చౌరస్తా వరకు, జలీల్‌పుర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఆయా ప్రాంతాల ప్రజలు, వ్యాపారులు విద్యుత్ సరఫరాలో ఏర్పడే అంతరాయానికి సహకరించాలని కోరారు.

పోస్టర్ ఆవిష్కరణ

భువనగిరి : పట్టణంలోని బైపాస్ రోడ్డులోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల వద్ద అండర్ పాస్‌ను నిర్మించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 30,31తేదీల్లో నిర్వహించనున్న నిరసన దీక్షలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆదివారం మండలంలోని రామకృష్ణపురంలో ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య మాట్లాడుతూ..ప్రభుత్వ ఐటీఐ కళాశాల నుంచి మండలంలోని రామకృష్ణాపురం, పెంచికల్‌పహాడ్‌కు వెళ్లేందుకు రోడ్డు దాటే క్రమంలో ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నాయన్నారు. అండర్‌పాస్ నిర్మించాలని నిర్వహించనున్న నిరసన దీక్షలకు ఆయా గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరణలో నాయకులు బండ వెంకటేష్, వారాల సంతోష్‌రెడ్డి, సుబ్బూరి రవి, బీరప్ప, బాలకృష్ణారెడ్డి, నర్సింహ, భిక్షపతి, ఆంజనేయులు పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు మానుకోవాలి

బీబీనగర్ : మండలంలోని గురుకుల ఆర్మీ మహిళా డిగ్రీ కళాశాలను జిల్లా నుంచి తాత్కాలికంగా తరలించడంపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కళాశాల మండలంలోనే కొనసాగుతుందని ప్రస్తుతం ఇక్కడ భవనం మరమ్మతుల కారణంగా తాత్కాలికంగా ఘట్‌కేసర్‌కు తరలిస్తున్నారని తెలిపారు. 10ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో పక్కా భవనం నిర్మించలేకపోవడంతోనే ఈ పరిస్థితి ఎర్పడిందని ఆరోపించారు. సమావేశంలో నాయకులు గోళి పింగళ్‌రెడ్డి, పాట్కోళ్ల శ్యామ్‌గౌడ్, గోళి నరేందర్‌రెడ్డి, సురకంటి సత్తిరెడ్డి, ఆగమయ్యగౌడ్, వెంకటేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

రామన్నపేట : మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన నోముల లింగయ్య, నోముల స్వామి ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందారు. ఆదివారం వారి కుటుంబాలకు స్థానిక ఆదిజాంబవ మహాసేన సభ్యులు ఒక్కో కుటుంబానికి రూ 13,900ల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో నోముల యాదగిరి, చిప్పలపల్లి రవీందర్, నోముల సుదర్శన్, ముత్యాల శివ, వంశీ, కృష్ణ, పర్వతాలు, విష్ణు నరసింహ, భీమలింగం, మల్లేష్, చిరంజీవి, చింటు పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని జాల గ్రామానికి చెందిన బొందుగుల మల్లయ్య ఇటీవల మృతి చెందాడు. ఆదివారం జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొన్యాల మల్లారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గంధమల్ల నర్సింహులు, నాయకులు ఠాకూర్ ఉపేందర్‌సింగ్, మొగిలి వెంకటయ్య, గుర్రాల బాలకనకయ్య, చెవిటి ప్రభాకర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీని బలోపేతం చేయాలి



నియామకపత్రాన్ని అందిస్తున్న రామచంద్రం

చౌటుప్పల్ : ఐఎన్‌టీయూసీని బలోపేతం చేయాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బోయ రామచంద్రం అన్నారు. పట్టణ కేంద్రానికి చెందిన ముత్యాల గణేష్‌కుమార్‌ను ఐఎన్‌టీయూసీ మున్సిపల్ కమిటీ అధ్యక్షుడిగా నియమిస్తూ ఆదివారం నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ బ్లాక్ అధ్యక్షుడు చామకూర రాజయ్య, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నర్సింహ, నాయకులు పెద్దగోని రమేష్, చింతల సాయిలు, వీరమళ్ల సత్తయ్య, ఎస్‌కె.జానిబాబు, ఆవుల ఏసుదాసు, హారీఫ్, బడేసాబ్, శ్రీనివాస్, చాంద్‌పాషి, కృష్ణ, జనార్దన్, మణిచరణ్, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లు ఇచ్చారు.. వసతులు మరిచారు

- డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో సమస్యల తిష్ట
- డ్రైయినేజీ పైపులైన్, వీధిదీపాలు కరువు
- తాగు నీటికి సైతం ఇబ్బందులు
- సమస్యలు పరిష్కరించాలని వేడుకోలు

ఆత్మకూరు(ఎం): గత ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో మౌలిక వసతులు కరవయ్యాయి. పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో అప్పటి ప్రభుత్వం ఆత్మకూరు(ఎం) మండల కేంద్రానికి 100 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరు చేసింది. 2020 ఆగష్టు 8న ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇందులో 48ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి 2023 మార్చి 1న అప్పటి ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. మౌలిక వసతులు కల్పించకుండానే లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించారు. దీంతో డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లలో ఉండడానికి లబ్ధిదారులు ఇష్ట పడడం లేదు. ప్రస్తుతం 15కుటుంబాలు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివసిస్తున్నారు. సౌకార్యాలు కల్పిస్తే ప్రతి ఒక్కరూ ఇక్కడ నివాసం ఉండే అవకాశం ఉందని లబ్ధిదారులు పేర్కొంటున్నారు.



డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయం



ఇళ్ల చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలు

సమస్యల తిష్ట

మండల కేంద్రంలో నిర్మించిన డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో సమస్యలు తిష్ట వేశాయి. డబుల్ బెడ్‌రూం ఇళ్లకు బిగించిన కిటికీలకు అద్దాలు, డ్రెయినేజీ పైపులైన్లు, వీధి దీపాలు లేవు. రక్షిత మంచినీటి ట్యాంక్ మెయిన్ గేట్ వాల్వ్ కిలో మీటరు దూరంలో ఉండడంతో తాగునీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇళ్ల చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగడంతో తేళ్లు, పాములు సంచరిస్తుండడంతో ఇంటి బయట అడుగు పెట్టలేని పరిస్థితి నెలకొంది. గ్రామానికి దూరంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఉండడంతో చెత్త సేకరణకు పంచాయతీ సిబ్బంది కూడా రావడం లేదు. కనీస సదుపాయలు లేని ఇళ్లలో ఎలా ఉండాలని పలువురు లబ్ధిదా రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పలుమార్లు తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల ఎదుట ఆందోళన కార్యక్రమాలను నిర్వహించిన ఫలితం లేకుండా పోయిందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పదించి డబుల్ బెడ్‌రూం ఇళ్లలో మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల చుట్టు పిచ్చి మొక్కలు దట్టంగా పెరిగాయి. దీంతో తేళ్లు, పాములు ఇళ్లల్లోకి వస్తున్నాయి. రాత్రి వేళల్లో ఇంటినుంచి బయటకు వెళ్లలేని పరిస్థితి ఉంది. కనీస వసతులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం.

– గందమల్ల రజిత, గృహిణి

పట్టించుకోవడం లేదు



డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో వసతులు కల్పించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. పంచాయతీ సిబ్బంది చెత్త సేకరణకు కూడా రావడం లేదు. మంచినీటి నల్లాలు సక్రమంగా లేవు. సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదు.

– ఎలిమినేటి శోభ, గృహిణి

వసతులు కల్పిస్తాం



మండల కేంద్రంలో నిర్మి ంచిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలిస్తాను. అక్కడ నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటాం. త్వరలోనే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో మౌలిక వసతులు కల్పిస్తాం.

– రాములు నాయక్, ఎంపీడీఓ

దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయం



విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం : తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయమని పలువురు నాయకులు అన్నారు. మండలంలోని మల్లారెడ్డిగూడెం గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ఆదివారం మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, కురుమ సంఘం రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశం, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాలు ఆర్థికంగా ఎదగాలంటే రాజకీయంగా బలోపేతం కావాలన్నారు. కొమరయ్య ఒక కులానికి చెందిన వాడు కాదని, అణిచివేతకు గురైన అణగారిన వర్గాల కోసం పోరాడిన మహనీయుడన్నారు. విగ్రహావిష్కరణలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చల్లమల్ల నర్సింహా రెడ్డి, కురుమ సంఘం రాష్ట్ర నాయకులు కనకాల శ్యాం, దోనూరి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెలమలు అన్నిరంగాల్లో రాణించాలి



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు

రామన్నపేట : వెలమలు అన్నిరంగాల్లో రాణించాలని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, సిర్పూర్ కాగజ్‌నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. ఆదివారం రామన్నపేటలో జరిగిన పద్మనాయక వెలమ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనంలో వారు పాల్గొని మాట్లాడా రు. ఇతర కులాలను గౌరవించి సహాయపడే సంస్కృతి వెలమలదన్నారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో వెలమలు ముందుంటురరన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వెలమ కుటుంబాలకు చెందిన పిల్లల ఉన్నత చదువులకు తోడ్పాటును అందించాలన్నారు. వెలమలు ధైర్య సహసాలకు తార్కాణమన్నారు. అనంతరం ఆ సఘం ఆధ్వర్యంలో రూపొందిచంఇన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పనకంటి భాస్కర్‌రావు అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో సమ్మేళనంలో వెలమ అసోసియేషన్ జిల్లా ప్రధానకార్యదర్శి పానుగోటి క్రిష్టారావు, గోన మోహన్‌రావు, ఏకాంబరరావు, నాయకులు మదూరి ప్రభాకర్‌రావు, మదూరి జ్యోతి రామచందర్‌రావు, సందినేని ప్రభాకర్‌రావు, పెండ్యాల వెంకటేశ్వర్‌రావు, వెంకటేశ్వరరావు, గోన ప్రభాకర్‌రావు, సోమేశ్వర్‌రావు, శ్రీధర్‌రావు, రామలింగారావు పాల్గొన్నారు.

సేవా రంగంలో ఆర్యవైశ్యులు ముందుంటారు

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి

వలిగొండ : సేవా రంగంలో ఆర్యవైశ్యులు ముందుంటారని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో నిర్వహించిన ఆర్యవైశ్య మండల, పట్టణ, యువజన కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్యవైశ్యులు రాజకీయంగా రాణించాలన్నారు. ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అన్నిరంగాల్లో రాణించాలన్నారు. అనంతరం మండల కమిటీ అధ్యక్షుడిగా బెలిద నాగేశ్వర్, పట్టణ కమిటీ అధ్యక్షుడిగా దోగిపర్తి సంతోష్ , యువజన కమిటీ అధ్యక్షుడిగా రేగూరి అమరేందర్ తో పాటు కమిటీల సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లాగారి శ్రీనివాస్, సంతోష్, నగేష్, గారిశెట్టి అశోక్, చీకటిమల్ల వెంకటేశ్వర్లు, వాకిటి అనంతరెడ్డి, పాశం సత్తి రెడ్డి, కుంభం విద్యాసాగర్ రెడ్డి, బడుగు సత్యనారాయణ, రమేష్, బందారపు లింగస్వామి, బోళ్ల సుదర్శన్, కృష్ణ పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలు నైపుణ్యాన్ని పెంచుతాయి



ప్రదర్శనను తిలకిస్తున్న ఉపాధ్యాయులు, గ్రామస్తులు

బొమ్మలరామారం : వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంచుతాయని కరస్పాండెంట్ కొండవీటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నాగినేనిపల్లి, మైలారం, మేడిపల్లి గ్రామాల్లో బీబీనగర్ కిడ్స్ కింగ్‌డమ్ హై స్కూల్ ఆధ్వర్యంలో వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. గ్రామీణ ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ఊరూరా ఆరోగ్య సమ్మేళనాల పేరిట వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నామన్నార. సేంద్రియ వ్యవసాయంతో జరిగే మేలును వివరించారు. వైజ్ఞానిక ప్రదర్శనలో చిరుధాన్యాల వినియోగం, ప్రకృతిలో లభించే సహజసిద్ధ ఔషదాలు, సేంద్రియ ఆహారంతో ఆరోగ్యానికి లభించే పోషకాలపై విద్యార్థులు ఏర్పాటు స్టాల్స్ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బోగ కల్పన, సుర్వీ గోవింద్ గౌడ్, ప్రిన్సిపాల్ బీఎస్‌కే రాజు, హెడ్మాస్టర్ భవాని, సునీల్ సుధాకర్, బాబుఖాన్, మోహన్ దాస్, శేఖర్ రెడ్డి, అంగడి అరవింద్, స్వప్న, రజిత, హరిత, మారియా, సోమా సుందరి, సంతోష,నీతు సింగ్, సుమిత్ర, వాసవి పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి

చౌటుప్పల్ : సీపీఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం నల్లగొండ పట్టణంలోని ఎన్‌జీ కళాశాలలో జరగనున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బహిరంగ సభకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, మాజీ కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ సమితీ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డిలు హాజరవుతారని తెలిపారు. సమావేశంలో నాయకులు శంకర్, రాములు, భిక్షపతి, అంజయ్య, కృష్ణ, యాదయ్య పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ నెల 30న నల్లగొండలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, శ్రీనివాస్‌రాజు, ఆంజనేయులు, రవి, స్వామి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

పద్నాలుగేళ్లు నిండిన వారికి సభ్యత్వం ఇవ్వాలి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

మోత్కూరు : పద్నాలుగేళ్లు నిండిన పద్మశాలి యువతీ, యువకులకు చేనేత సహకార సంఘాల్లో సభ్యత్వం ఇవ్వాలని పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్కా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండల పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలీలు సంఘటితంగా, రాజకీయంగా ఎదగాలన్నారు. చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతికుమార్ మాట్లాడుతూ పద్మశాలి సంఘం కులస్తుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు మహేశ్వరం వెంకటేశ్వర్లు, నాయకులు శ్రీరామ్ సత్తయ్య, వంగరి బాల నర్సయ్య, బింగి వైకుంఠం, చింతకింది శ్రీధర్, రవ్వ పాండు, గుండు ప్రసాద్, పోచం కన్నయ్య, వారాల నరేష్, అంబదాస్, యాదగిరి, జిల్లా రవి, అనబత్తుల వెంకన్న, చంద్రమౌళి, లక్ష్మణ్, గోవర్దన్, సత్యనారాయణ, వంగరి రాములు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని నిరాహార దీక్ష



నిరాహార దీక్షలో పాల్గొన్న సీపీఎం నాయకులు

చౌటుప్పల్ రూరల్: గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని పంతంగి గ్రామంలో ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలనలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. పారిశుద్ధ్య పనులు చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రాగీరు కిష్టయ్య, మాజీ సర్పంచ్ చీరిక సంజీవరెడ్డి, మండల కమిటీ సభ్యుడు బోయ యాదయ్య, రోడ్డ సోని, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పల్లె మధుకృష్ణ, మండల కార్యదర్శి గడ్డెటి సుర్జిత్, రత్నం శ్రీకాంత్, నేరడి మహేష్, నందగిరి వెంకటేశం, చిట్యాల బుచ్చిరెడ్డి, కడగంచి మల్లయ్య, రాములు, మల్లయ్య, బోయ మధు, కడగంచి రాజు, సిద్దగోని శ్రీకాంత్, నక్క లింగస్వామి, రోడ్డ భగత్‌సింగ్, శివకుమార్, బర్రె రాజు, చీరిక అలివేలు, సప్పిడి కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు మర్యాల విద్యార్థులు ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సీఎం కప్ క్రీడా పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు పడిగిపల్లి నిర్మల జ్యోతి తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ జిల్లా స్థాయిలో నిర్వహించిన అథ్లెటిక్స్, ఖోఖోపోటీల్లో పాఠశాలకు చెందిన హరిష్మా, అక్షయ, సంధ్య, నిహారిక, ప్రవళిక, చరణ్, నరేష్, దీపక్‌లు ప్రతిభ చాటి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. హన్మకొండలో ఈ నెల31 జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులను జిల్లా యువజన క్రీడల అధికారి ధనంజయులు, మండల విద్యాధికారి రోజారాణి, ఉపాధ్యాయ బృందం శ్రీకాంత్, స్వరూపరాణి, సిద్దులు, రాజు, ముఖిద్, రవీశ్వర్, సుజాత, శ్రీధర్, నాగజ్యోతి, శ్రీదేవి, గోపాల్, సుష్మ,భవాని అభినందించారు.

కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయం



ర్యాలీ నిర్వహిస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు

చౌటుప్పల్ : భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా భవన నిర్మాణ కార్మిక సంఘం పనిచేస్తుందని ఆ సంఘం మండల అధ్యక్షుడు గునమోని రాములు అన్నారు. ఆదివారం ఆ సంఘం 30వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రధానకార్యదర్శి కలకుంట్ల శివకుమార్, లక్కారం సంఘం అధ్యక్షుడు లందగిరి వెంకటయ్య, ప్రదానకార్యదర్శి లందగిరి యాదయ్య, తంగడపల్లి సంఘం అధ్యక్షుడు ఎర్నం శ్రీనివాస్, ప్రదానకార్యదర్శి జువ్వి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

భువనగిరిటౌన్ : ఎన్నికల సమయంలో ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి డిమాండ్ చేశారు. ఆశాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన బస్సు జాతా ఆదివారం పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా సీ ఐ టీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 10సంవత్సరాలు మోసపోయారని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. నేటికీ ఆశావర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించలేదని, పనిభారంతో ఇబ్బందులకు గురవుతున్నారని వారికి కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆశాల పోరాటం పునరావృతం కాకుండా సమస్యలు పరిష్కరించాలని, లేనియెడల మరో పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. డిసెంబర్ 15న నిర్మల్ జిల్లాలో ప్రారంభమైన ఆశాల బస్సు జాతా డిసెంబర్ 31న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ నిర్వహించే ఆశాల సభతో ముగుస్తుందన్నారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆర్.సాధన, రాష్ట్ర సహాయ కార్యదర్శి సునీత, ఆశా యూనియస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముక్కర్ల వెంకటమ్మ, కాసగోని లలిత, పుష్ప, సంతోష, జ్యోతి, హేమలత పాల్గొన్నారు.

గ్రామ సభల్లోనే లబ్ధిదారులను ఎంపిక చేయాలి

మోత్కూరు : ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్దిదారులను గ్రామ సభల్లోనే ఎంపిక చేయాలని బీజేపీ మండల ఉపాధ్యక్షుడు గూడె మధుసూదన్ యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలన్నారు. ఆయన వెంట బూత్ అధ్యక్షుడు బరిగెల పుల్లయ్య, నాయకులు బరిగెల శేఖర్, ముక్కాముల గణేష్, వెండి రజనీకాంత్, బరిగెల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా బాలరాజు

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామంలో మార్కండేయ పద్మశాలి సంఘం కమిటీ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బింగి బాలరాజు ఉపాధ్యక్షులుగా ఆడెపు సత్యనారాయణ, బింగి నాగేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎన్నికైన వారిని సంఘం సభ్యులను సన్మానించారు.

ఘనంగా గోదాదేవి పల్లకీ సేవ

రామన్నపేట : మండలకేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గోదాదేవి అమ్మవారి పల్లకి సేవను కనులపండువగా నిర్వహించారు. పల్లకి సేవలో ఆలయచైర్మెన్ లవనం ఉపేందర్, భక్తులు సిందం లింగయ్య, గంజి భాస్కర్, గంజి అశోక్, యాదగిరి, కొత్తమాసు, కొంపల్లి వెంకటేశం, కోట విజయ వెంకన్న, బాసరాజు అశోక్‌కుమార్, మాంద్ర సత్యనారాయణ, డాక్టర్ రాయ్ పలువురు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

మన్మోహన్‌సింగ్‌కు ఘన నివాళి

భూదాన్‌పోచంపల్లి : మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి పట్ల పట్టణంలో ఆదివారం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా నేతాజీ చౌరస్తా వద్ద మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్మికులు కుక్క నరేశ్, జంగయ్య, బాలస్వామి, హరికృష్ణ, శంకర్, రాజు, శేఖర్, పరమేశ్, వెంకటేశ్, ముత్తమ్మ, లక్ష్మమ్మ, బుచ్చమ్మ, శారద, నాగమ్మ, లలిత తదితరులు పాల్గొన్నారు.

రజకులకు పింఛన్ ఇవ్వాలి

బొమ్మలరామారం : యాభై ఏళ్లు దాటిన రజకులకు పింఛన్లు ఇవ్వాలని టీ ఆర్‌ఆర్‌ఎస్ (తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి) జిల్లా నాయకుడు జూపల్లి జంగయ్య రజక ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని చీకటిమామిడి గ్రామంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కులవృత్తికి ఆదరణ కరువైందని జీవనోపాధి కోసం రజకులకు వ్యక్తిగత రుణాలను మంజూరు చేయాలన్నారు. అనంతరం జనగామలో జరిగే టీఆర్‌ఆర్‌ఎస్ 3వ రాష్ట్ర మహాసభలకు తరలివెళ్లారు. కార్యక్రమంలో నాయకులు జూపల్లి పాండు, నర్సింహులు, భూమయ్య, బాబు, పాండు, చంద్రమౌళి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

భువనగిరి : ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు అన్నారు. మండలంలోని అనంతారం గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించచరు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు వినయ్‌కుమార్, రాకేష్, ఫౌజియా, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

మృతుల కుటుంబాలకు పూర్వవిద్యార్థుల చేయూత



ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాలు ఇస్తున్న పూర్వవిద్యార్థులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2001–02సంవత్సరంలో పదోతరగతి చదివిన మధు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం పూర్వ విద్యార్థులు మృతుడి కుమార్తె పేరిట రూ.25వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. అదేవిధంగా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మరో విద్యార్థి బండారి కిరణ్‌కుమార్ కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాంకుంట్ల మల్లేశ్, శ్రీకాంత్, వట్టిపల్లి లింగస్వామి, గోదాసు శేఖర్, చింతకింది శ్రీనివాస్, మహేశ్, నీరుడు కృష్ణయ్య, యాదగిరి పలువురు నాయకులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఆలేరురూరల్ : ఐఎన్‌టీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్ రూపొందించిన క్యాలెండర్‌ను ఆదివారం ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సుడుగు జీవన్‌రెడ్డి, ఎజాజ్, ముదిగొండ శ్రీకాంత్, జక్కుల శ్రీనివాస్, ఎగ్గిడి యాదగిరి, ప్రభాకర్, చంద్రం, లింగం, మాజీద్, కొరుటూరి సిద్దులు, నాగరాజు, వెంకటేష్, యాదగిరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాల్లో కమ్యూనిస్టుల పాత్ర కీలకం

భువనగిరి : ప్రజా ఉద్యమాల్లో కమ్యూనిస్టుల పాత్ర కీలకమని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్ అన్నారు. ఆదివారం మండలంలోని కూనూరులో సీపీఎం శతాబ్ది ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కమిటీ కార్యదర్శి రాములు, వడి శ్రీను, పాశం రాములు, మల్లేష్ పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం

చౌటుప్పల్ : చౌటుప్పల్‌కు చెందిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక, నియోజకవర్గ అధ్యక్షుడు పెద్దగోని రమేష్‌గౌడ్‌లు ఆదివారం యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు.

మాజీ ఎంపీటీసీ భద్రమ్మ మృతి

రామన్నపేట: మండలంలోని దుబ్బాక గ్రామ మాజీ ఎంపీటీసీ మేకల భద్రమ్మ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందింది. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, టీపీసీసీ మాజీ కార్యదర్శి దైద రవీందర్‌లు ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎంపీపీ నీల దయాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, గంగుల వెంకటరాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, మదూరి జ్యోతి, గుత్తా నర్సిరెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, ఎండీ రెహాన్, అక్రం, జమీరొద్దిన్, కూనూరు సాయి తదితరులు పాల్గొన్నారు.

మైలార్‌గూడెంలో వైద్యశిబిరం

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మైలార్‌గూడెం గ్రామంలో ఆదివారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సొసైటీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో వైద్య సేవలందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వృద్ధులకు అండగా రెడ్ క్రాస్ సొసైటీ నిలుస్తుందన్నారు. అనంతరం గ్రామ రెడ్ క్రాస్ సొసైటీ కమిటీ చైర్మన్‌గా మెతుకు భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా మల్లేష్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ రాంరెడ్డి, బాలాజీ, వెంకట్‌రెడ్డి, హమీద్, శ్రీనివాస్‌రెడ్డి, చారి, అంజయ్య, జయశ్రీ, గిరిధర్, ఉపేందర్, స్పందన, లావణ్య పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతికి కృషి

చౌటుప్పల్ : రైతుల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. స్థా ఆదివారం సింగిల్‌విండో పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచామన్నారు. ఈ సందర్భంగా రైతు సమావేశ మందిరంతో పాటు సంఘం కార్యాలయ నూతన భవనం నిర్మించాలని తీర్మానించారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, సీఈఓ ఎరుకల రమేష్, డైరెక్టర్లు గుండెబోయిన రూపమ్మమల్లయ్య, దూర్క కృష్ణ, పబ్బతి వెంకటేశం, దొడ్డి శ్రీశైలం, దుబ్బాక శోధర్‌రెడ్డి, బాతరాజు సాయిలు, పానుగోతు సూర, దొడి బాలరాజు పాల్గొన్నారు.